బీఆర్‌ఎస్‌కు పెరిగిన ప్రజా ఆశీర్వాదం

- పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు కారుకే..
- కాంగ్రెస్ మాయ మాటల గారడీ ప్రజలకు అర్థమైంది
- బీజేపీతో ఒరిగేదేమీ లేదన్నది అందరికీ తెలిసిందే
- ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలి
- కంచర్ల కృష్ణారెడ్డికి భారీ మెజారిటీ ఇవ్వాలి
- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి


19వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, మే 6 : బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజా ఆశీర్వాదం మరింత పెరిగిందని, పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు ఇచ్చేందుకు జనం సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మాయ మాటలకు మోసపోయి గోసపడుతున్న ప్రజలు బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుంటున్నారని తెలిపారు. అధికార యావ తప్ప కాంగ్రెస్‌తో ప్రయోజనం లేదని తేటతెల్లమైందని, అందుకే అతితక్కువ సమయంలో ఆ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత మొదలైందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థిస్తూ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 19వ వార్డులో ఇంటింటికీ వెళ్లి జగదీశ్‌రెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అతితక్కువ సమయంలోనే కాంగ్రెస్ మోసం ప్రజలకు అర్థమైందని, బీజేపీతో తమకు కొత్తగా ఒరిగేదేమీ లేదనే విషయం అందరికీ తెలిసిందేనని తెలిపారు. తెలంగాణపై అక్కసు తప్ప అభివృద్ధి పట్టని ఆ రెండు పార్టీల అభ్యర్థులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి జనం బ్రహ్మరథం పడుతున్నారని.. బీఆర్‌ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన పొరపాటును సరిచేసుకుంటామని చెప్తున్నారని తెలిపారు. ఇది బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపుతున్నదని చెప్పారు. ప్రచారంలో సూర్యాపేట పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రాంచందర్‌నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, కౌన్సిలర్లు సుంకరి అరుణ రమేశ్, మడిపల్లి విక్రమ్, నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, సయ్యద్ సలీమ్, ఉపేందర్‌రావు, శ్రీనివాస్ యాదవ్, రమేశ్, శ్రీను, ప్రకాశ్, సురేశ్, సల్మా మస్తాన్, కరుణశ్రీ, అంజమ్మ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలో ధాన్యం పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్రావ్

ధాన్యం కాంటాలు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ వెంకట్రావ్

ఆత్మకూర్.ఎస్, మే 6 : కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని త్వరగా కాంటాలు వేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిపోయిందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. కాంటా అయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరవేయాలన్నారు. ఆయన వెంట తాసీల్దార్ వినోద్‌కుమార్, పీఏసీఎస్ సీఈఓ పట్నం లక్ష్మారెడ్డి, ఏఈఓ శైలజ, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రకుమార్, రైతులు ఉన్నారు.

రూట్ మొబైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- ఎన్నికల నిర్వహణను బాధ్యతగా చేయాలి : ఎస్పీ రాహుల్ హెగ్డే

మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, మే 6 : లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా సూర్యాపేట జిల్లాలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం కోదాడ, హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల రూట్ మొబైల్స్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సామగ్రి స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలించడం నుంచి ఎన్నికలు ముగిసి మళ్లీ స్ట్రాంగ్ రూమ్‌లకు చేరే వరకు రూట్ మొబైల్స్ సిబ్బంది అప్రమత్తంగా పని చేయాలన్నారు. గ్రామాల్లో పరిస్థితులను గమనిస్తూ ఈవీఎంలకు, ఎన్నికల సామగ్రి, ఎన్నికల విధుల సిబ్బందికి పూర్తి భద్రత కల్పించడంలో రూట్ మొబైల్స్ సిబ్బంది ప్రధాన భూమిక పోషించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణలో రూట్ మొబైల్స్ పనిని, ప్రణాళికను సిబ్బందికి వివరించి సలహాలు అందించారు. అధికారులతో సమన్వయంతో పని చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న అధికారులు, సెక్టార్ అధికారుల ఫోన్ నంబర్లు కలిగి ఉండాలని చెప్పారు. సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రజితారెడ్డి, చరమందరాజు, ఎన్నికల సెల్ సిబ్బంది, టెక్నికల్ టీం, రూట్ మొబైల్ సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు పోలీస్ సిబ్బందికి వివరణ

జిల్లా ఎన్నికల నిర్వహణలో జిల్లా పోలీసు సిబ్బందికి అనుబంధంగా ఉన్న సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసు సిబ్బంది, తమిళనాడు, అరుణాచల్ ప్రదేశ్ రాష్ర్టాల పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తారని ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడి జిల్లా పరిస్థితులను వివరించారు.

ప్రజావాణికి 8 ఫిర్యాదులు

సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 8 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. ఫిర్యాదులను త్వరగా పరిశీలించి బాధితులకు భరోసా కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. అనుమతులు లేకుండా ఎవరూ సభలు, సమావేశాలు నిర్వహించవద్దని సూచించారు.

ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలి

శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఎంపీడీఓ గిరిబాబు

చిలుకూరు, మే 6 : ఎన్నికల విధులను వలంటీర్లు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ గిరిబాబు, ఎస్‌ఐ సురభి రాంబాబు అన్నారు. చిలుకూరులోని మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్లకు సోమవారం ఎన్నికల శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న పోలింగ్ బూత్‌ల వద్ద విధులు నిర్వహించాలన్నారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద జాగ్రత్తగా ఉంటూ ఎప్పటికప్పుడు పోలీసులకు, ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పోతుగంటి వీరాచారికి జాతీయ స్థాయి కలం అవార్డు

కలం అవార్డు అందుకుంటున్న పోతుగంటి వీరాచారి

బొడ్రాయిబజార్, మే 6 : జిల్లా కేంద్రానికి చెందిన కవి, సామాజికవేత్త డాక్టర్ పోతుగంటి వీరాచారి సాహితీ శేఖర బిరుదుతోపాటు జాతీయ స్థాయి కలం అవార్డును అందుకున్నారు. పెద్దపల్లి జిల్లా మంథనిలోని జానకిరామ కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన అంతర్జాతీయ శ్రీగౌతమేశ్వర సాహితీ కళా సేవా సమితి నాలుగో వార్షికోత్సవ సభలో పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై కవితా గానం చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. శ్రీగౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ అధ్యక్షుడు దూడపాక శ్రీధర్, గౌరవ సలహాదారులు పొర్ల వేణుగోపాలరావు, కవి, రచయిత, విమర్శకులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, పురం మంగ, మోదెపల్లి సీనమ్మ చేతుల మీదుగా వీరాచారి అవార్డు అందుకున్నారు. రెండు తెలుగు రాష్ర్టాల నుంచి సుమారు 60మంది కవులు పాల్గొన్న ఈ సభలో అవార్డు పొందిన పోతుగంటి వీరాచారికి పట్టణానికి చెందిన కళాభిమానులు, సాహితీవేత్తలు అభినందనలు తెలిపారు.

సమావేశమైన పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బొడ్రాయిబజార్, మే 6 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాజా బహుద్దూర్ వెంకట రామిరెడ్డి ఉన్నత పాఠశాల పదో తరగతి తొలి బ్యాచ్ 1990-91 విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అప్పటి విద్యార్థులు ఒకరినొకరు పలుకరించుకొని గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సత్యనారాయణరెడ్డి, సుధాకర్‌రావు, హిమామ్, భిక్షపతిని సన్మానించారు. తొలుత పాఠశాల ఫౌండర్, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫేమస్ మ్యాథ్స్ టీచర్ దివంగత వెంకట్‌రెడ్డి సార్‌ను మననం చేసుకుంటూ మౌనం పాటించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, హైదరాబాద్ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, సరికొండ రామకృష్ణ, గోపీకృష్ణ, రాజేశ్‌రెడ్డి, హరీశ్ రాజు, మంజుల, హిమబిందు, దీపిక పద్మ, హరిత, సరిత పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కోదాడ రూరల్, మే 6 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చిమిర్యాల గ్రామానికి చెందిన శ్రీకాంత్ కుటుంబానికి గ్రామానికి చెందిన గఫూర్ మేస్త్రీ సోమవారం రూ.25వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గతంలో తను చేసిన సేవా కార్యక్రమాలకు సహకారం అందించిన జానకి, నెల్లూరి నాగేశ్వర్‌రావు, రావూరి రాజేంద్ర, ఉపేందర్, మోహన్‌రావు, మల్లికార్జున్‌రావుకు అభినందనలు తెలిపారు.

31వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, సునీత జగదీశ్‌రెడ్డి, కంచర్ల రమాదేవి, మహిళా నాయకులు

కాంగ్రెస్‌వి గారడీ గ్యారెంటీలు

- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం : గుంటకండ్ల సునీత

సూర్యాపేట టౌన్, మే 6 : కాంగ్రెస్ పార్టీవి గారడీ గ్యారెంటీలు అని, మహిళలకు రూ.2500 ఇచ్చినం అని రాహుల్ గాంధీ చెప్పడం హాస్యాస్పదమని, ఇది ముమ్మాటికీ తెలంగాణ ఆడపడుచులను అవమానించడమేనని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత అన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ సూర్యాపేట పట్టణంలో బీఆర్‌ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. 23, 31, 33వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవితో కలిసి సునీత ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓట్ల కోసం ఇంతటి అబద్ధాలకు పూనుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్‌వి గారడీ గ్యారెంటీలని, బీజేపీవి దొంగ మాటలని, ఆ పార్టీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మహిళల పేరున ఎన్నో పథకాలు తీసుకొచ్చి ఆడపడుచుల కళ్లల్లో ఆనందం నింపిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో పెంచిన పెన్షన్ ఇవ్వకపోగా పాత పెన్షన్‌ను సరైన సమయంలో ఇవ్వకపోవడంతో ఒంటరి మహిళలు, వృద్ధులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని వాపోయారు. ఇప్పుడు మళ్లీ ప్రజలను నమ్మించేందుకు అడ్డగోలు హామీలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గతంలో కేసీఆర్ పెద్ద కొడుకులా పెన్షన్ ఇచ్చి తమకు ఆధారమైతే.. ప్రస్తుతం పెన్షన్ రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వృద్ధులు పేర్కొన్నారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు, నాయకులు ఉపేందర్‌రావు, వీరస్వామి, సయ్యద్ సలీం, శ్రీనివాస్, విక్రమ్, శ్రీనివాస్ రెడ్డి, సల్మా మస్తాన్, కరుణశ్రీ, అంజమ్మ, మహేశ్వరి పాల్గొన్నారు.

సూర్యాపేటలో టీ స్టాల్ వద్ద చాయ్ తాగుతున్న బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీ బడుగుల, రాంచందర్‌నాయక్

టీ కొట్టు వద్ద కాసేపు..

సూర్యాపేట టౌన్, మే 22 : రోజంతా ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో సోమవారం సాయంత్రం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏపూర్ బస్టాండ్ సెంటర్‌లో గల టీ స్టాల్ వద్ద కాసేపు ఆగి టీ తాగారు. అక్కడున్న వారితో ముచ్చటించారు. ఆయన వెంట మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎన్నికల ఇన్‌చార్జి రాంచందర్‌నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, నాయకులు కక్కిరేణి నాగయ్య, పలస వెంకన్న, సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- జోరుగా బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

గరిడేపల్లి, మే 6 : బీఆర్‌ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ అన్నారు. మండలంలోని పొనుగోడు, మర్రికుంట, గడ్డిపల్లి, కుతుబ్‌షాపురం, వెలిదండ, కోనాయిగూడెం తదితర గ్రామాల్లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు తగిన న్యాయం జరిగిందన్నారు. పేదల జీవితాలు బాగుపడాలంటే బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, ఎంపీటీసీ మేకల స్రవంతి శోభన్‌బాబు, నాయకులు కీత రామారావు, సీత రాంరెడ్డి, మాశెట్టి శ్రీహరి, సైదిరెడ్డి, భాస్కర్, వెంకటేశ్వర్లు, నాగరాజు, నారాయణ, వీరారెడ్డి పాల్గొన్నారు.

మఠంపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరని జడ్పీటీసీ జగన్‌నాయక్, ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అన్నారు. మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. డీసీసీబీ డైరెక్టర్ కొమ్ము కరుణ, నాయకులు బాణోతు సైదమ్మ, పిండిప్రోలు రామచంద్రయ్య, మట్టయ్య, బాలూనాయక్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, వెంకటరమణ, రామాంజిరెడ్డి, సైదులు, భరత్‌నాయక్, బాబూనాయక్, నాగరాజు, నాగూనాయక్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని కందులవారిగూడెం, రోళ్లవారిగూడెం, మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఓట్లు అభ్యర్థించారు. రాష్ర్టానికి కేసీఆర్ చేసిన అభివృద్ధిని, కాంగ్రెస్ విస్మరించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, చెన్నబోయిన సైదులు, రాపోలు నవీన్‌కుమార్, చిత్తలూరి సైదులు, సుదర్శన్, శ్రీను, పిచ్చిరెడ్డి, వెంకన్న, హుస్సేన్, రాంరెడ్డి, రాములు, లింగయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు బెల్లంకొండ అమర్, జక్కుల నాగేశ్వర్‌రావు, నగేశ్, నరసింహారావు, రాంబాబు, శ్రీనివాస్, చంద్రమౌళి, అంజి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

హుజూర్‌నగర్ రూరల్ : రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మండలంలోని అమరవరంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, నాయకులు కామిశెట్టి వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, సైదులు, మట్టారెడ్డి, గురువారెడ్డి పాల్గొన్నారు.

గరిడేపల్లి : పొనుగోడులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మఠంపల్లి మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నేరేడుచర్ల : కందులవారిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ప్రచారం


అర్వపల్లి : నాణ్యతండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నాగారం, మే 6 : బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని మండలంలోని పసునూరు గ్రామంలో ఆ పార్టీ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పొదిల రమేశ్, చిల్లర చంద్రమౌళి, కూరం వెంకన్న, ఈదుల కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, సతీశ్, ఉమేశ్, వెంకన్న, నాగరాజు, సత్తయ్య, గోవర్ధన్, విజయ్ పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలోని రెడ్డిగూడెం, రామచంద్రాపురం గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎస్‌ఏ రజాక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలకు మరోసారి బలి కావద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, నాగెల్లి శ్రవణ్‌కుమార్, మారెల్లి యాకయ్య, వెలుగు వెంకన్న, ఫరీద్, వెంకన్న, ప్రతాప్, జ్ఞానసుందర్, నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని నాణ్యతండాలో బీఆర్‌ఎస్ శ్రేణులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది బీఆర్‌ఎస్సే అన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, మాజీ సర్పంచ్ మాణిక్యం, నాయకులు పాల్గొన్నారు.

నాగారం : పసునూరులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మద్దిరాల : రామచంద్రాపురంలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

అర్వపల్లి, మే 6 : మండలంలోని అడివెంల, తిమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీడీ మధుసూదనరాజు సోమవారం తనిఖీ చేశారు. లారీల కొరత ఏమైనా ఉందా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సీరియల్ నిర్వహణతోపాటు టాబ్ ఎంట్రీ త్వరగా చేయాలని సూచించారు. ఆయన వెంట ఏపీఎం మల్లేశ్, వీఓఏ విజయ ఉన్నారు.

అడివెంల ఐకేపీ సెంటర్‌ను పరిశీలిస్తున్న పీడీ మధుసూదనరాజు

ఉండ్రుగొండ ఉమామహేశ్వరాలయంలో రుద్రాభిషేకం

చివ్వెంల, మే 6 : మండలంలోని ఉండ్రుగొండ గుట్టల్లో వెలిసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో గల ఉమామహేశ్వర ఆలయంలో సోమవారం చైత్ర మాస శివరాత్రి సందర్భంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. మంత్ర మూర్తి మనోహరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆదుర్తి రామయ్య, బందకవి కృష్ణమోహన్, గుండా శ్రీనివాస్ పాల్గొన్నారు.

రుద్రాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

బీఆర్‌ఎస్ రోడ్‌షోకు తరలిన నాయకులు

చిలుకూరు, మే 6 : కోదాడలో సోమవారం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి రోడ్‌షోకు మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు కస్తూరి నర్సయ్య, అల్సకాని జనార్దన్, బెల్లంకొండ నాగయ్య, అంబాల రాంబాబు, లింగరాజు, పాషా ఉన్నారు.

బీఆర్‌ఎస్ రోడ్‌షోకు వెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

కోదాడ రూరల్ : రోడ్ షోకు బయల్దేరిన దొరకుంట గ్రామ నాయకులు

మాజీ సర్పంచ్ దశరథకు ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి నివాళి

అర్వపల్లి, మే 6 : మండలంలోని కుంచమర్తి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ మన్నె దశరథ ఆదివారం మృతి చెందాడు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యాయాదవ్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం దశరథ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : డీఎస్పీ సురేందర్‌రెడ్డి

కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ సురేందర్‌రెడ్డి

హుజూర్‌నగర్, మే 6 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని కబడ్డీ జాతీయ క్రీడాకారుడు, డీఎస్పీ సుంకి సురేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి కబడ్డీ శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులు క్రీడా నైపుణ్యాలు నేర్చుకోవడానికి శిక్షణ శిబిరాలు ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బెల్లంకొండ రామ్‌చందర్ గౌడ్, సీనియర్ క్రీడాకారులు చిరంజీవి, రవీందర్‌రెడ్డి, కోచ్ సునీల్ పాల్గొన్నారు.

రామాలయంలో 16 రోజుల పండుగ

నేరేడుచర్ల, మే 6 : పట్టణంలోని కోదండ రామాలయంలో సోమవారం 16 రోజుల పండుగను వైభవంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు వెంకటరమణ, ఆలయ పూజారి ఆశిష్ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు, గణపతి పూజ, పుణ్యాహవాచనం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సుందరకాండ శ్రీనివాస్ సుందరకాండ పారాయణాన్ని నిర్వహించారు.